
# త్వమేవాహం

అనంత

"భజసేవాయాం...అంటే భగవంతుని సేవించడమే భక్తి. భక్తికి పరాకాష్ఠ భగవంతునిలో భక్తుడు విలీనం కావటం. అంటే ఇద్దరూ ఒకటి అయిపోవటం. అప్పుడే, భగవంతుడు, భక్తుడు అనే భేదం ఉండదు. ఇద్దరూ ఒక్కటే..." మంద్ర స్వరంలో మనసుని తట్టి, ఆత్మని మేల్కొలుపుతున్నట్టుగా హాయిగా సాగుతోంది శ్రీ ఆత్మానందస్వామివారి ప్రవచనం. రిటైరయినాక నాకిదొక కాలక్షేపం అయింది. సాయంత్రం కాగానే మా కాలనీలో ఉండే గుడికి వెళ్ళి కూర్చోటం, కాసేపు దానికి సమీపంలోనే ఉన్న పార్కులో పచార్లు చేయ్యటం, నాలాంటి వాళ్ళతో కబుర్లాడి ఇంటికి రావటం.



అయితే ఒక వారం రోజులుగా దేవాలయంలో శ్రీ ఆత్మానందస్వామి వారి ఆధ్మాత్మిక ప్రవచనాలు జరుగుతున్నాయి. ఆధ్మాత్మికతని, భక్తిని అందరికీ అందుబాటులో ఉండే సులభశైలిలో బోధిస్తూ, ఎంతోమందిని సన్మార్గంలోకి మళ్ళించారని వారికెంతో మంచి పేరుంది. వారు చెపుతున్నది వింటున్నంత సేపూ ఎంతో హాయిగా, ఆనందంగా అనిపిస్తుంది. కాని, తర్వాత ఆలోచిస్తే ఏమీ అంతుపట్టదు. ఈ ధోరణి అలవాటు పడితే ఏమన్నా అర్థం అవుతుందేమో! భక్తుడు భగవంతుడు అవటం ఏమిటి? ఇది మనకి కొరుకుడుపడే విషయం కాదు.

ఇంటికి వెళ్ళిన తర్వాత మళ్ళీ రేపు సాయంత్రం దాకా నాకీ విషయాలు గుర్తేరావు. ఇవాల్టి నుంచీ మరీను. ఎందుకంటే ఇవ్వాళే మాపండు వస్తాడు. కొన్నాళ్ళు ఇల్లు ఆనందనందనమే. సంబరాల బృందావనమే. పండుకి నాకు ఉన్న సంబంధం, బంధం అటువంటిది.

నా రిటైర్మెంటు, మా అమ్మాయి పురుటికి రావటం ఒక్కసారే జరిగాయి. చాలా కాలం తర్వాత మా అందరి కుటుంబాలలో విరిసిన బోసినవ్వు వాడు. వాడంటే అందరికీ మురిపమే. ముద్దే. నాకూ మంచి కాలక్షేపం. కాని, మా వసూకి మాత్రం అది పునర్జన్మ. ఎన్నో కాంప్లికేషన్సులోంచి ఎలాగో బయటపడింది. కనీసం ఒక్క ఏడాది నిరంతర వైద్య పర్యవేక్షణ, విశ్రాంతి అవసరం అయ్యాయి. వసు ఎంతో కష్టపడింది. బాధపడింది. కాని, ఈ వంకన మాకు అనందం దొరికింది. ఇంటిపని, వంట పనికి తోడు వసుకి కూడా సేవ చేయాల్సి రావటంతో సావిత్రికి



## 'ముర్గీవాలీ' అల్టిమేటం

జాగర్స్ పార్క్ సినిమా చూసినవాళ్లందరికీ పెరిజాద్ జోరాబియన్ గుర్తే. కమ్మర్షియల్‌కు బొత్తిగా తక్కువ, పారలల్‌కు చాలా ఎక్కువ అన్నట్టు రెంటికీ చెడ్డ రేవడయిందా సినిమా. అదృష్టవంతురాలు కాబట్టి పెరిజాద్‌కు మొదటినుంచీ టీవీ సీరియల్స్‌లో మంచి గుర్తింపు వస్తోంది. ఈ మధ్యే పూర్తయిన 'దేవకి' సీరియల్‌లో చాలా బాగా చేసినట్టు ట్రేడ్‌టాక్. తనకేమో పెద్దతెరమీద మోజు. కానీ వచ్చే నిర్మాతలంతా తక్కువ బడ్జెట్‌లో సినిమాను చుట్టేద్దామని చూసేవారే. దాంతో ఆ పిల్ల నిరాశ పడిపోయింది. ఇంకొద్ది నెలలపాటు చూసి పరిస్థితి ఇలాగే వుంటే తమ వంశపారంపర్య వ్యాపారం పౌల్ట్రీకి వెళ్లిపోదామని ఆలోచిస్తోంది. ఎం.బి.ఎ. చదివింది తను. అదీ ధీమా.

కొంచెం పని ఎక్కువ అయిందనే చెప్పొచ్చు. నేను హాయిగా, రిటైరై విశ్రాంతి తీసుకుంటున్నాను. మరి, సావిత్రికి రిటైర్మెంటు, విశ్రాంతి ఎప్పుడు?... అందుకే తనకి కొంచెం సాయం చెయ్యాలని నిశ్చయించుకున్నాను. కానీ, ..... ఏం చెయ్యగలను? నాకీ పనులేవీ అలవాటు లేవే?....

నెమ్మదిగా నేను చేయగల పనులు కనిపించాయి. ఉయ్యాల ఊపటం, పండుగాడు మేలుకుంటే, ఉయ్యాల దగ్గిర కాపలా ఉండటం, పక్క తడిపితే సావిత్రిని పిలవటం, వాడు ఏడుస్తుంటే ముట్టుకోకుండా పలకరించటం.... ఇలా వాడు నా దిన చర్యలో భాగం అయిపోయాడు. వాడు పెరుగుతుంటే నాకు వాడిని ఎత్తుకునే ధైర్యం, తడిసిన పక్కబట్టలు మార్చే ఒడుపు, ఆకలికి ఏడ్చాడో, ఇంకెందుకేడిచాడో తెలుసుకునే నేర్పు వచ్చాయి. వాడు తరచూ చూసే మొహం నాదే. వాడిని పలకరించే గొంతు నాదే. వాడు 'ఉ.. ఊ.....' అంటూ పలకడం నేర్చినప్పుడు మొదట విన్న అదృష్టం నాదే. వాడి నోటి వెంట వచ్చిన మొదటి పలుకు, పిలుపు నాదే–''తాత'' అని.

వాడు మొదటిసారి ''తాత!'' అన్నప్పుడు ఎంత పొంగి పోయానో!– ముందు నన్నే పిలిచాడు అని. చిన్న పిల్లలని, మా పిల్లలైనా ఎప్పుడూ ఎత్తుకుని ఎరగని నేను వీడిని నెలల గుడ్డుగా ఉన్నప్పుడే ఎత్తుకుంటే, అందరికీ ఆశ్చర్యమే! వసు నెమ్మదిగా కోలుకుంటోంది అన్న సంతోషం వెనక, చిన్న దిగులు, కానీ, ఏం చెయ్యగలం?

పాకటం, తప్పటడుగులు వెయ్యటం ముద్దుగానే ఉన్నాయి. పరుగులు నేర్చి, గడప దాటినప్పుడే మనస్సు కలుక్కుమంది. ఇవ్వాళో, రేపో వీడు ఇల్లు వదిలి వెళ్ళిపోతాడు గదా అని.

''ఇంతకాలం ఇక్కడుండి మనకి అలవాటైపోయాడు అనవసరంగా. రేపు వీడెళ్ళిపోతే ఇల్లంతా బోసిపోతుంది. మనం ఎలా ఉండగలం?'' అని నేను దిగులుపడినప్పుడల్లా సావిత్రి నాతో వాదిస్తుంది,''వాడు ఇక్కడుండి మనకి ఈ ఆనందం పొందే అవకాశం కల్పించాడు. పాపం! వాడి తాతా నాయినమ్మలకి ఆ అదృష్టం కూడా లేదు కదా! వీడి చిన్నతనం వాళ్ళకి తెలియదు కదా! ఈ భాగ్యానికి సంతోషించండి'' అని.

నిజమే! కాని, పాడు మనస్సు! కోరికల పుట్ట!!

వాడికి ఏణ్ణర్థం వచ్చేసరికి చక్కగా మాట్లాడటం వచ్చింది. వసు ఆరోగ్యం బాగుపడిందని డాక్టర్ నిర్ధారణ చెయ్యటంతో, వసు పండుని తీసుకుని అత్తవారింటికి వెళ్ళింది. ఇల్లంతా శూన్యం. మనసంతా కాళీ అయినట్టుంది. ఇద్దరం పిచ్చిపట్టినట్టు కూర్చున్నాం. మోగుతున్న ఫోను తీయాలన్న ఉత్సాహం కూడా లేదు. నెమ్మదిగా సావిత్రే లేచి వెళ్ళి ఫోను తీసింది. ఫోను వసు ఇంటినించి. పండు ఆ ఇంట్లోకి వెళ్ళిన గంట సేపు బాగానే ఉన్నాట్ట. కాని చీకటి పడిన దగ్గర్నుంచి చికాకుపడి, నసిగి ఇప్పుడు బాగా ఏడుస్తున్నాట్ట. పాలు కూడా తాగలేదట. 'తాత, తాత' అని ఒక్కటే ఏడుపట. కనీసం ఫోనులోనైనా మాట్లాడి ఓదార్చితే ఊరుకుంటాడని వసు ఆశ. అప్పటివరకు ఉన్న నిర్లిప్తత స్థానంలో రకరకాల భావాలు ముసురుకొచ్చాయి. ఉద్వేగాన్ని అణచుకుంటూ వాడితో మామూలుగా మాట్లాడటం చాలా కష్టమయ్యింది.

''నాన్నా! బజ్జో! అమ్మ దగ్గిర. అమ్మమ్మ, తాత ఇప్పుడే వచ్చేస్తారు'' అంటూ సముదాయిస్తూ మాట్లాడుతున్నాను. వాడు'' తాతా!తాతా! దా!'' అంటుంటే కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి. కాని, చెట్టంత మగవాడిని ఏడవకూడదు కదా! నిగ్రహించుకోటం బ్రహ్మప్రయత్నమే! ఎలాగో అలాగ పది నిముషాలు మాట్లాడాక నీరసానికి కాబోలు పడుకున్నాడు వాడు. నిద్దట్లో సీసాతోనన్నా పాలు పట్టమని చెప్పాను. మేమిద్దరం కనీసం కాఫీ తాగాము. పాపం! వెర్రి తండ్రి! పాలైనా తాగలేదట! ఎంత ప్రేమ, మామీద!!

''చిన్న పిల్లాడు కదా! అలవాటు లేని చోటు. ఎవరైనా అంతే! రేపటికల్లా సద్దుకుపోతాడు!'' సావిత్రి సద్దిచెప్పే ప్రయత్నం చేస్తోంది. నా మనసు బాగా తెలుసుగా!

''అయినా వాడి నెప్పుడూ అక్కడ అలవాటు చెయ్యలేదు. ఎప్పుడూ అక్కడ అరగంటకన్నా ఎక్కువ ఉంచలేదు మరి!....'' నా ముఖం చూసి మాటలాపింది సావిత్రి.

మర్నాడే వాణ్ణి తీసుకొచ్చింది వసు. ఒక్కరోజు ఉండి వెళ్ళింది. రెండు రోజుల తరువాత మళ్ళీ వచ్చింది. అలా నెమ్మదిగా అలవాటు చేసింది. కాని, వాడు ఇక్కడున్నంత ఆనందంగా అక్కడ ఉండడని దాని అత్తగారికీ, మామగారికీ, మా అల్లుడికీ బాధే! కాని, అది మేం కావాలని చేసింది కాదు కదా! ఫోను మోగితే ''తాత'' అని లాక్కుంటాడట! రోజుకు పది సార్లైనా ఫోనెత్తి ''హలో!తాతా!'' అని మాట్లాడతాడట. అందుకని వసు రోజుకి కనీసం రెండు సార్లైనా ఫోన్ చేసి మాట్లాడిస్తుంది నాతో. ఇవ్వాళ మా అల్లుడు ఆఫీసు పనిమీద సింగపూర్ వెడుతున్నాడట. ఒక వారం రోజులు మాదగ్గర ఉండటానికి వస్తోంది వసు– అంటే పండు. నా ఉద్వేగానికి సంభ్రమానికి కారణం అదే!

రోజూ కన్నా ముందు ఇల్లు చేరిన నన్ను చూసి సావిత్రి నవ్వింది. పట్టుబడ్డ దొంగలాగా తప్పించుకుని లోపలికి వెళ్ళాను. అరగంట సుదీర్ఘ నిరీక్షణ

తర్వాత ప్రత్యక్షమయ్యారిద్దరూ. వస్తూనే ''తాతా'' అంటూ మెడకి చుట్టేసుకున్నాడు.

''రా!రా! పండూ! కాళ్ళూ చేతులు కడుక్కుందాం'' వసు లోపలికి పిలిచింది.

''తాతా! నువ్వే!'' అన్నాడు

''నేను కడుగుతాను లే అమ్మా!'' అన్నాను.

'' మీ దగ్గర మరీ గారాలు పోతున్నాడు చూడండి! మా అత్తగారూ, మామగారూ ఎంత ముద్దు చేసినా అంటీ ముట్టనట్టుంటాడు-''వీడికిన్ని మాటలొొచ్చని కూడా అందరికీ తెలియదు'' అంది వసు.

* * *

''**తాతా తింతా!**'' అంటూ పేచీ పెడితే వాడికి నా కంచంలోనే కలిపి పెట్టే ప్రయత్నం చేస్తున్నాను. ప్రతి ముద్దకి ముందు ఏదో మాట్లాడుతూనే ఉన్నాడు.

''**తాతా!** ఆమ్ము! **తాతా!** కామ్ము! **తాతా!** బొొబ్బ. తాతా! దా'' అంటూ వాగుతున్నాడు.

''**తాతా!తాతా!చూడు తాతా!**'' సావిత్రి ముసి ముసి నవ్వులు విసురుతూ ''వసూ! చూడవే మన వాడి ప్రత్యేక భాష. అందరూ 'క' భాష, 'గ' భాష అంటూ కోడ్ బాషలు తయారు చేసుకుంటారు కదా! వీడు కూడా 'తాత' భాష తయారు చేసుకున్నాడు. ప్రతీ మాటకు ముందు,వెనుక 'తాత' ఉంటుంది చూడు మంత్రాన్ని సంపుటి చేసినట్టు'' అంది.

''అవునమ్మా! నువ్వన్నది నిజమే! మరి వాడు తాత పిచ్చిగాడు కదా! ఆయనా అంతే అనుకో! అయినా, నాన్నా! వాడలా అతుక్కుపోవటానికేం చేశావు చెప్పు'' అంది వసు నవ్వుతూ.

''నేనేం చెయ్యకపోవటమే కారణమనుకుంటాను. మీలాగా ఊరికే ఎత్తుకోటం, మందు వెయ్యటం, ఇంజక్షన్‌లు ఇప్పించటం, అన్నం పెట్టటం నేను చెయ్యలేదు కదా! అంతే'' అంటూ తేల్చేశాను.

కాని, వాడు నా మీద చూపే ఇష్టం నాకు అర్ధమేకాదు.

''శంకూ! నా తండీ!'' అంటూ మెడచుట్టూ చేతులువేసి గట్టిగా కౌగలించుకుని ముద్దులు వర్షం కురిపిస్తాడు. ''శంకూ!'' అని నన్ను మానాన్నగారొక్కరే పిలుస్తూ ఉండేవారు. ఆటల మధ్యలో హఠాత్తుగా ''శంకూ!దా!'' అని పిలిచి చిన్నపిల్లలని గదమాయించినట్లు గదమాయిస్తాడు. ఇదేం చోద్యమో!

నా కంచంలో అన్నాన్ని వసు తీసుకుని పెడుతుంటే, నేనే పెడుతున్నాననుకొని తింటున్నాడు. వాడికి మూతి కడిగేసరికి నిద్ర ముంచుకొొచ్చింది. మళ్ళీ అడిగించుకోకుండా నేనే, నా మంచంమీద పడుకోబెట్టాను. నా కోసం వసు, సావిత్రి ఎదురు చూస్తున్నారు భోజనానికి.

''నాన్నా! నువ్వంటే వాడికి ఇష్టం కాదు. పిచ్చి. ఆ పిచ్చి తగ్గించకపోతే కష్టం అనిపిస్తుంది'' అంది వసు అప్పడం విరుస్తూ.

''ఇక్కడకు తీసుకురావడం తగ్గింది కదా! అదే పోతుందిలే'' అన్నాను.

''స్కూలుకి వెడితే, తోటి పిల్లలతో ఆటల్లో పడి , చదువులో పడి మర్చి పోతాడులే'' అంది సావిత్రి.

'' అక్కడ కూడా ఇలాగే మాట్లాడితే, పిచ్చి కింద జమ కడతారేమో!'' నవ్వుతూనే అన్నా, వసు మాటల్లో కించిత్ భయం ఉన్నట్టనిపించింది.

* * *

''**తాతా! తాతా! లే! తాతా! తాతా!**'' అంటూ చిన్నారి చేతులు ముఖంమీద కదలాడుతుంటే మెలకువ వచ్చింది. ఇద్దరం ముఖం కడిగాం. వరండాలో కూర్చొని పేపరు చూస్తూ, కాఫీ తాగటం నాకు, సావిత్రికి అలవాటు. నేను కుర్చీలో కూర్చోగానే వాడు పేపరు తెచ్చి ఇచ్చాడు. మనసు ద్రవించింది. సావిత్రి కాఫీ గ్లాసులు, పాల గ్లాసు ఒక ప్లేట్లో పెట్టి తెచ్చింది. పక్కనే బోర్నవిటా, కార్న్‌ఫ్లేక్స్.

''పండూ! పాలల్లో ఏం వెయ్యను? బోర్నవిటానా? కార్న్‌ఫ్లేక్సనా?

''అవి వద్దు తాత వెయ్యి'' అన్నాడు. మాకు అర్థం కాలేదు. మళ్ళీ అడిగింది సావిత్రి మరింత వివరంగా, అన్నీ చూపించి.

''తాత కావ'' అన్నాడు నిక్కచ్చిగా.


నిద్ర కళనున్నాడు. పూర్తిగా మెలకువ రాలేదేమో అనుకుని బోర్నవిటా వేసి, నా ఒళ్ళో కూర్చోపెట్టుకుని, ఎడం చేత్తో నా కాఫీ గ్లాసు పట్టుకొని, కుడి చేత్తో వాడి పాలగ్లాసు అందుకుని తాగించాను. సావిత్రి ఒక్కటే నవ్వు. పాలమారింది కూడా.

* * *

నాతో మాట్లాడుతూ పప్పన్నం అంతా తినేశాడు. వసుధ వాడితో ''చారన్నం తింటావా? పెరుగన్నం తింటావా?'' అని అడిగింది.

## 'బి' ఫర్ బాంబ్!!!

బిగువైన కథ లేకపోతే బిగ్ బి కూడా ఏమీ చేయలేడని రుజువయింది. వరుసపెట్టి వచ్చిన బాలీవుడ్ బాద్‌షా సినిమాలన్నీ బాక్సాఫీసు దగ్గర చతికిలబడ్డాయి. 'దేవ్' సినిమా అమితాబ్‌కి నటుడిగా మంచిపేరైతే తెచ్చిందికానీ కాసుల వర్షం కురిపించలేకపోయింది. ఎంతోమంది ఆసక్తిగా ఎదురుచూసిన 'లక్ష్య' పరిస్థితీ అంతే. ఇందులో గుండెను తడిమే సన్నివేశాలయితే వున్నాయికానీ వాటిని గుదిగుచ్చే దారం బిగువుగా లేదు. దానితో పూలన్నీ నేలపాలయ్యాయి. ఇక 'దీవార్' పెద్ద ఫ్లాప్. పంపిణీదారులకు వూహించని చావుదెబ్బ. అసలా సినిమాలో ఇండియాకు చెందిన యుద్ధఖైదీలు పారిపోయేందుకు సొరంగం తవ్వుకునేలా పాకిస్తాన్ జైలర్ అనుమతి ఎందుకిచ్చాడన్నది ఎవరికీ అర్థం కావడంలేదు. జెనీవా సదస్సు తీర్మానం ప్రకారం పారిపోయేందుకు ప్రయత్నించే హక్కు ప్రతి యుద్ధ ఖైదీకి వుంటుంది. దాన్ని నిరోధించే అధికారం జైలర్‌కూ వుంటుంది. కానీ ఇవేమీ కూడా సినిమాలో సరిగా ఎస్టాబ్లిష్ కాలేదు.



''తాత తింతా'' అన్నాడు.

''చూశావా నాన్నా వీడి మాటలు. ఇంటి దగ్గరా అంతే. అన్నిటి జవాబు తాతే. ఇది పిచ్చి కాదంటావా? రోజూ నన్ను తింటాడు. ఇవాళ నిన్ను తింటాడట''.

''అనటం రాక అలా అన్నాడేమో!'' పైకి అన్నా ఉదయం సంఘటన మనసులో మెదిలింది.

''వాడికి ఎప్పటికీ అనటం రాదు. సరిగా మాట్లాడితే అన్ని సార్లు 'తా' అనలేడుగా. ముద్ద మాటలు అయితేనే 'తంతా' అనగలడు. అందుకని వాడు జీవితాంతం ముద్ద మాటలు మానడు అంటారు వాళ్ళ నాన్న'' అంది వసు.

వాడు నాతో ఏమేమో మాట్లాడుతున్నాడు. నా మనసు వసు మాటల మీద ఉంది. రేడియోలో ''ప్రేమా, పిచ్చీ ఒక్కటే'' భానుమతి పాట వస్తోంది. సావిత్రి కిసుక్కున నవ్వింది నన్ను చూసి.

మధ్యాహ్నం కరెంటు పోవటంతో విసన కర్రతో పండుకి విసురుతూ, నావంక చూస్తూ సావిత్రి ''నీవు లేక నేను లేను, నేను లేక నువ్వు లేవు. నువ్వే నేను....నేనే నువ్వు'' అంటూ కూనిరాగం తీస్తోంది. అంటే చాలా మంచి మూడ్‌లో వుందన్నమాటా. నన్ను ఎగతాళి చేస్తోందా? అనుకోకుండా ఆ పాట పాడిందా? ... ఏమో?

తను నా మనసుకి అద్దం కదా!...

నా శరీరాన్ని మనసునీ పట్టి బంధించిన పండు....

నా మనసుని అద్దంలా ప్రతిఫలింపచేస్తున్న సావిత్రి...

ఏమిటీ బంధాలు? అని ప్రశ్నిస్తున్న ఆత్మానంద స్వామి...

ఆలోచిస్తూ ఎప్పుడు నిద్రలోకి జారుకున్నానో తెలియదు. మెలకువ వచ్చేసరికి పండు నా బొజ్జమీదనుంచి జారి, చంకలో దూరి పడుకున్నాడు. కరెంటు వచ్చింది. హాల్లో నుంచి తల్లీ కూతుళ్ళ మాటలు నెమ్మదిగా వినపడుతున్నాయి.

''నువ్వెన్నన్నా చెప్పమ్మా! వాడంటే మీ ఇద్దరికీ గారాబం. వాడేం చేసినా ముద్దే! అన్నయ్యలన్నట్టు మామీద ఎప్పుడైనా ఇంత ప్రేమ చూపించారా?'' వసుకి సావిత్రి ఏం జవాబిచ్చిందో నాకు సరిగా వినపడలేదు.

నేను వాడు లేచేవరకూ లేవద్దనుకున్నాను. కానీ, బంధువులు పెళ్ళి పిలుపుకి వచ్చారు. వాళ్ళ గొంతులతో పాటు ''నాన్న లేచారేమో చూడు'' అని సావిత్రి అనటం వినిపించింది. ఇక బాగుండదని నేనే ముఖం కుడుక్కుని హాలులోకి వచ్చాను. వాళ్ళు నాచేతికి కార్డు ఇచ్చి వివరాలు చెపుతున్నారు. ఈ లోపే ''తాతా'' అంటూ లేచి వచ్చాడు పండు. నేను పక్కన లేకపోవటం అంత త్వరగా పసికట్టాడన్నమాట. వాడిని వళ్ళో కూర్చోబెట్టుకునే కాఫీ తాగుతున్నాను.

పిలవటానికి వచ్చిన శేఖర్ ''వసుధ కొడుకా?'' అని నన్నడిగి '' ఎంత ముద్దుగా ఉన్నాడో'' అని ఒక కాంప్లిమెంట్ ఇచ్చి, ''నీ పేరేంటి నాన్నా?'' అని వాడిని అడిగాడు.

''శంకుతాత'' అన్నాడు వాడు ఠక్కున.



## స్వర్ణకాంతితో మెరిసే బుద్ధవిగ్రహం!

*హాంకాంగ్ నగరంలో 60 మిలియన్ డాలర్ల ఖర్చుతో 20 మీటర్ల పొడవు గల కంచు లోహంతో తయారుచేసిన బుద్ధ విగ్రహం నిర్మించారు. ఆ విగ్రహంపై పడుతున్న సూర్యకిరణాల కాంతితో మెరిసిపోయే ఈ బుద్ధ విగ్రహాన్ని చూసినవారు జీవితాంతం గుర్తుంచుకుంటారు.*

*సేకరణ: పోడూరి ప్రభాకరదత్తు*

శేఖరు ఊరుకోకుండా ''మీ తాత పేరు కాదురా, నీ పేరు చెప్పు'' అన్నాడు.

''నేను శంకుతాత'' అన్నాడు పండు.

''బాగుంది. మీ పేరే పెట్టారా మనవడికి?'' అన్నాడు శేఖర్.

''పూర్తిగా మెలకువ వచ్చినట్టు లేదు. వాడి పేరు అభిజిత్'' అన్నాను.

కప్పులు తీయ్యటానికి వచ్చిన వసుధ నావంక అదోలా చూసింది. పెళ్ళికి వసుధను కూడా రమ్మని శేఖర్ వాళ్ళు చెప్పి వెళ్ళిపోయారు.

''ఇదే తంతు వాడిది ఇంటి దగ్గర కూడా! ఏ ప్రశ్నకైనా వాడి జవాబు ఒక్కటే. ''శంకుతాత!'' అందరి పేర్లూ, అన్ని వస్తువులూ తెలుసు. మొదట్లో చెప్పేవాడు కూడా''.

''సర్వం ఖల్విదం బ్రహ్మ'' అన్నట్టు వాడికి సర్వం శంకుతాత అన్నమాట. గొప్ప బ్రహ్మజ్ఞాని నీ కొడుకు అంది సావిత్రి.

''అదిగో, అలాగే అనొద్దు.దాని కొడుకే గాని, నీకు మనవడు కాదా?''

'' ఎందుకు కాదూ? దానికి కొడుకు కూడా కదా!''

అదే ఎక్కువ కాలం ఉండేది, ఉండాల్సిన బంధం అని చెపుతోందా? ఊరుకున్నాను.

ముఖం కడిగి పాలు పట్టటానికి తీసుకువెళ్ళింది వసు వాడిని

''మనం పిల్లల్ని ప్రేమిస్తున్నాం అనుకుంటాంగాని అది అబద్ధం. వాళ్ళే మనపై ప్రేమ పెంచుకుని, మనం వాళ్ళను ప్రేమించేటట్లు చేస్తారు. ఎందుకంటే వాళ్ళకు ప్రేమించటం మాత్రమే తెలుసు, అదీ నిస్వార్థంగా. వాళ్ళ మనసులు ఇంకా కలుషితం కావుగా! ఈర్ష్యాసూయలూ, రాగద్వేషాలూ తర్వాత నేర్చుకుంటారు. మనం అప్పటికే అవన్నీ పెంచి పోషించిన వాళ్ళం కనుక మనది 'మమకారం' అవుతుంది'' అంది సావిత్రి.

''అటువంటి నిష్కల్మషమైన, స్వచ్ఛమైన ప్రేమని మనకి మొదటిసారి అందిచ్చినవాడు పండు కదూ!'' అన్నాను.

''మీ వరకు అది నిజం. నా పిల్లలు ముగ్గురితోనూ నాకదే అనుభవం''. సావిత్రి నాకళ్ళ ముందు ఎంతో ఎత్తుకు ఎదిగిపోయింది.

''మరి, నాకెప్పుడూ చెప్పలేదేం?''

''ప్రేమ చెపితే అర్థం కాదు. అనుభవించాలి. ప్రేమించాలి. ఎంతగా అంటే, ఎడబాటు తెలియకుండా, తనే ఆ వస్తువో, ఆ మనిషో అయిపోయేటట్టుగా......అందులో తాను ఇమిడిపోయి... ఒదిగిపోయి తన అస్తిత్వాన్ని కోల్పోయేంతగా.'

''నువ్వు నాలోను, నేను నీ లోనూ ఒదిగిపోయినట్లా?''

''సుమారుగా అలాగే అనుకోండి''.

''అంటే భార్యాభర్తల భౌతికమైన సాన్నిహిత్యానికి వెనక ఇంత ప్రేమబంధం ఉందా? ఎక్కడా ఎవరూ చెప్పలేదే?''

''ఉన్నది అదేగాని గుర్తించరెవ్వరూ''.

''పండు మళ్ళీ నా ఒళ్ళో చేరిపోయాడు. అంటే నాలో ఒదిగిపోయాడు. నా ఎడబాటు సహించడు. ఎందుకంటే తను నేనుగా అయిపోవాలనుకున్నాడు. అందుకే, తనది నా పేరే అన్నాడు. తాను తాగేది, తినేది అంతా నేనే? తన అస్తిత్వం నాలో లయం చేస్తున్నాడు. పండే శంకుతాత. శంకుతాతే పండు. నేపథ్యంలో శ్రీ ఆత్మానందస్వామి మాటలు మంద్రంగా, మంత్రంగా మెదులుతున్నాయి.

''......భక్తి అంటే పరమప్రేమ, గోపికల్లాగ – తామే కృష్ణుడైపోయినట్లు. అందుకే ప్రతీ గోపికకి పక్క గోపిక కృష్ణుడులాగా అనిపిస్తుంది....''

''.....అంటే, అప్పుడు భక్తుడు, భగవంతుడు అనే భేదం ఉండదు. భగవంతుడే భక్తుడు. భక్తుడే భగవంతుడు.....''

''అంటే, పండే శంకుతాత, శంకుతాతే పండు.....'' ఇది నా వ్యాఖ్యానం. నాకు అర్థమయిన విషయం.

''శివశంకర ప్రసాదుగారూ! గుడిలో ప్రవచనానికి బయలుదేర లేదా?'' పక్కింటి మూర్తిగారు ఆగారు నా కోసం గేటు దగ్గర.

''రానండీ ఇవాళ. మీ రెళ్ళండి'' అన్నాను.

నాకు ఇంట్లోనే మహా వాక్యాలకి అర్థంతోపాటు అనుభూతి కూడా అందించే పరమాత్మానంద స్వామి ఉన్నారు కదా! అనుకున్నాను.